ఆయుర్వేదాచార్య
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పూర్ణచంద్రోదయం
తులం 1-కి రు. 20-0-0
(బంగారు భస్మం విడిగా యివ్వబడును.)
వసంతకుసుమాకరం
తులం 1 కి రు. 25/- 800 విధములగు
ఆయుర్వేదౌషధములు దొరకును.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాడీపేట — గుంటూరు.

ఆంధ్రపత్రిక.

316847

"యెమికో" బ్యాటరీ రేడియోలు
బ్యాటరీలతో సహా రెడీగా వున్నవి
మరియు "యెమికో" కరెంటు రేడియోలు
సేవిలు, సీలింగ్ ఫాన్లు, మోటర్లు
దొరకును.
రావు అండ్ మూర్తి,
3-వ లైను, అరండల్ పేట,
గుంటూరు.

The Andhra Patrika, Madras, } Regd No. 1118, Vol, 34 No. 76 SATURDAY 28th JUNE 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

పార్లమెంటులో రానున్న ఇండియాబిల్లు ముసాయిదా

ఢిల్లీ అధికారులు పరిశీలించి తిరిగి బ్రిటిష్ ప్రభుత్వానికి అందజేశారట

1935 భారతప్రభుత్వచట్టానికి అవసరాలకుతగినట్టు సవరణ

న్యూఢిల్లీ, జూన్ 26: భారతప్రభుత్వ 1935 సంవరపు చట్టాన్ని సవరిస్తూ త్వరలో పార్లమెంటులో ప్రతిపాదితం కాబోతున్న బిల్లు ముసాయిదాను, యిక్కడి అధికారులు పరిశీలించి ఇటీవలనే బ్రిటిషు ప్రభుత్వానికి తిరిగి పంపారని తెలుస్తోంది. ఈబిల్లు ముసాయిదా పూర్తిఅయి, యీ వారాంతంలోగానో, లేక వచ్చే వారారంభంలోగానో వైస్రాయికి అందుతుంది. అప్పుడు వైస్రాయి దీనిని భారత నాయకులకు నివేదిస్తాడని నమ్మకంగా తెలుస్తోంది.

భారత నాయకులతోను, పార్లమెంటులోని ప్రతిపక్షీయులతోను సమాలోచనలు జరిగి, బిల్లు ముసాయిదా పూర్తియై ప్రకటింప బడేటంతవరకు 1935 సం॥ చట్టానికి యేయే సవరణలు సూచించబడినాయో వివరంగా తెలియడం కష్టం.

ఈ బిల్లులో 21 క్లాజు అంటాయని, భారతయూనియన్, పాకిస్థాన్ అధినివేశ ప్రభుత్వాల సృష్టికి యింటులో అవకాశం కల్పించబడుతుందని, యీ అధినివేశ ప్రభుత్వద్వయానికి యే యే సూత్రాలమీద అధికారాన్ని బ్రిటిషుప్రభుత్వం ఒప్పగించాల్సి ఉంటుందో స్పష్టంగా యిందులో నిర్వచించబడుతుందని ఆశ్చర్యవర్గాలద్వారా తెలుస్తోంది. అధికారదత్తతకు సంబంధించి నిర్వచించబడే వీటన్నింటిని అమలుపర్చడానికి 1935 సం॥ భారతప్రభుత్వ చట్టాన్ని అవలంబించక తప్పదు. 1935 చట్టంలోని నిబంధనలలో కొటిని స్వీకరించాలో, తన మంత్రులతో సమాలోచించి నిర్ణయించే అధికారం గవర్నరు జనరల్‌కు యివ్వబడింది.

1935 చట్టసవరణ బిల్లులో ప్రధానమైన అంశాలు: మొదటిది భారతదేశానికి సంబంధించిన శాసన నిర్మాణాధికారాన్ని, పరిపాలనా నిర్వహణ బాధ్యతలను బ్రిటిషు ప్రభుత్వం సంపూర్ణంగా వదులుకోవడం పోతే ఇక భారత పరిపాలనా నిర్వహణకు సంబంధించినంతవరకు, బ్రిటిషు సార్వభౌమప్రభుత్వం మాజీప్రభుత్వ హోదాలోనే ఉంటుంది; రెండవది వెస్టుమినిస్టర్ చట్ట అవశేషానికి మించిన అధికారాలు భారత అధినివేశ ప్రభుత్వ ద్వయానికి కల్పించబడతాయి. ప్రస్తుత సమావేశంలో అన్నివిషయాలకంటే ఎక్కువ ప్రాధాన్యత యీ బిల్లుకే యివ్వబడింది. జులై మాసాంతంలోగా, యీ బిల్లు శాసనమౌతుందని, బ్రిటిష్ ప్రభుత్వం విశ్వసిస్తోంది. అధికారదత్తతకై నిర్ణీతమైన తేదీకన్నా పడుతూండటంచేత, బ్రిటిషుప్రభుత్వపు శ్రద్ధగూడా రోజురోజూ అభివృద్ధి అవుతోంది. భారత ప్రభుత్వాల స్వరూపం ఇంకా బయటపడవలసి ఉన్నప్పటికి, ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం అధినివేశ ప్రభుత్వద్వయానికి బీజప్రాయంగా ఉంటుందని బ్రిటిషువారు భావిస్తున్నారు.

బ్రిటిషు పార్లమెంటుకు, వేసవి విశ్రాంతి ఆగస్టు 9 వ తేదీన ప్రారంభమౌతుంది. అధికారదత్తతకు సంబంధిం

3 వ పేజీ చూడుడు

"బెంగాల్ లీగు ప్రభుత్వాన్ని తక్షణం రద్దుచేయాలి"

డా॥ శ్యామప్రసాద్‌ముఖర్జీ హెచ్చరిక

కలకత్తా, జూన్ 26: "కొద్దిరోజుల్లో బెంగాలు లీగుమంత్రివర్గాన్ని రద్దుచెయ్యకపోతే, దేశంలోని అభ్యుదయపక్షాలన్నీ కలిసి, ఈ మంత్రివర్గపరిపాలన సాగకుండా బహిష్కారం చేయవలసి వస్తుంది," అని డా॥ శ్యామప్రసాద్‌ముఖర్జీ ఇక్కడ ఒక బహిరంగసభలో హెచ్చరించాడు. "రాష్ట్ర విభజన అంగీకరించిన తర్వాత, మొత్తం రాష్ట్రాన్ని తాత్కాలికంగా నైనా పాలించటానికి దానికేవిధిమైన హక్కులేదు. దైవందిన పరిపాలనా వ్యవహారాలనమాత్రమే అది చూస్తుందికాబట్టి, దానిచర్యమీద ఒక హద్దువిధించుతుంది. అనటం చాల హాస్యాస్పదమైన విషయం. గతవారంలో ఈప్రభుత్వంచేసిన ఉద్యోగ నియామకాలను, ఇచ్చిన గ్రాంట్లను, ఇష్టంవచ్చినట్లు నిలవలను మార్చటమును, నిష్పాక్షికంగా పరిశీలిస్తే విస్మయులు మవుతాము" అని ముఖర్జీగారు ఉపన్యసించారు.

హారిసన్ రోడ్డులో జరిగిన దారుణఘటనలలో శేగర్డులను హైకోర్టు విడిచిపెట్టిందనీ తిరిగి విచారణ జరపడం అవసరమనీకూడా వీరు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విద్యావిషయిక సమావేశం వాయిదా

న్యూఢిల్లీ జూన్ 26: ప్రస్తుత రాజకీయపరిస్థితులవల్ల జులై 11,12 తేదీల్లో జరగవలసిన విద్యావిషయిక సమావేశాన్ని విద్యాశాఖ సభ్యుడు అజాద్ రద్దుచేయటానికి నిర్ణయించినట్లు ప్రభుత్వవార్త తెలియజేస్తున్నది. ఐతే ఆగస్టునెలమధ్యలో ఢిల్లీలో సమావేశానికి ఆయన ఆలోచిస్తున్నాడు.

సరిహద్దు రిఫరెండం: వైస్రాయితో గాంధిజీ సమాలోచన

న్యూఢిల్లీ, జూన్ 26: గాంధిజీ ఈరోజు అపరాహ్ణం వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటన్‌ను కలుసుకొన్నారు. సరిహద్దు రిఫరెండం, పంజాబ్ పరిస్థితులను వీరు చర్చించినట్లు తెలుస్తున్నది. వీరి సమావేశం గంటా నలభై అయిదు నిమిషాలు జరిగింది.

ఈ రోజు వైస్రాయిని కలుసుకున్నప్పుడు గాంధిజీ పంజాబురాష్ట్రంలో అక్రమ చర్యలను అరికట్టడానికి తక్షణమే పూనుకోవలసిందని మౌంట్ బాటెన్‌కు హెచ్చరిక చేసినట్లు తెలుస్తున్నది. పంజాబు విషయమై సంప్రతించడానికి వైస్రాయి త్వరలో జిన్నాను రమ్మనవచ్చు. యు. ప్రె.

పటేల్ పి. సి. జోషి సమాలోచన

రాజకీయ పరిస్థితుల పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 26: భారత జాతీయ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పి. సి. జోషీ ఈ సాయంత్రం సర్దార్ పటేల్‌తో ఒక గంటసేపు సంభాషించాడు. జోషీ ఈ మధ్య పండిట్ నెహ్రూతో సంప్రతించిన విషయం పాఠకులకు జ్ఞాపకం వుండవచ్చు. జోషీ జరుపుతున్న ఈ సంప్రతింపులకు ఇక్కడి నాజకీయవర్గాలవారు ప్రాధాన్యాన్ని ఇస్తున్నారు. బ్రిటిష్ ప్రభుత్వం జూన్ 3వ తేదీచేసిన ప్రకటనఫలితంగా ఏర్పడిన నూతన రాజకీయ పరిణామంవల్ల ఈ సమాలోచనలు జరపవలసిన అగత్యం ఏర్పడిందని అభిజ్ఞులు అంటున్నారు.

మొన్న సి. ఐ. సి. సి. సమావేశం జరిగినప్పుడు వివిధ వామపక్షాలవారూ దేశాన్ని ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో సహకరించడం అవసరమని సర్దార్ పటేల్ ఉద్బోధించాడు. ప్రత్యేకించి కమ్యూనిస్టుపార్టీ కూడా సహకరించాలని పటేల్ కోరి వున్నాడు. యు. ప్రె.

గాంధీజీతో రాజేంద్రబాబు సమాలోచన

న్యూఢిల్లీ, జూన్ 26: డాక్టరురాజేంద్రప్రసాదు, సి. హెచ్. భాభాగార్లు నేడు మహాత్ముణ్ణి దర్శించారు.

ఇండోనీషియా ప్రధాని డాక్టర్ షరీర్ రాజీనామా

రాజకీయపక్షాలతో అభిప్రాయభేదం

డా. సోకర్నో సర్వాధికార స్వీకారం

జోగ్‌జగర్తా, జూన్ 27: ఇండోనీషియా ప్రతిష్టంభన అత్యంత క్లిష్టపరిణామానికి వచ్చింది. ప్రధాని డా॥ షరీర్ తన పదవికి ఈరోజు రాజీనామా ఇచ్చాడు. దేశభవిష్యత్తునే దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టంభనను పరిష్కరిద్దామనే ఉద్దేశంతో ప్రధాని షరీర్ ఈవారం ప్రారంభంలో డచ్చివారు కోరిన కొన్నిషరతులకు సమ్మతించడం జరిగింది. ఐతే షరీర్ ఒప్పుకున్న కొన్నిషరతులను ఇండోనీషియాలోని ప్రధాన రాజకీయపక్షాలు తోసివేసినవి. ఈ రాజకీయపక్షాలలో డా॥ షరీర్ పక్షంకూడా ఒకటి. రాజకీయపక్షాలలో తన మాటనెగ్గని కారణంచేత షరీర్ తన ప్రధానామాత్యపదవికి రాజీనామా ఇవ్వవలసివచ్చింది. ఇతడు 1945 నవంబరు నెలనుంచీ ఇండోనీషియా రిపబ్లికన్ ప్రభుత్వప్రధానామాత్యుడుగా పనిచేస్తున్నాడు.

రిపబ్లికన్ ప్రభుత్వాధ్యక్షుడు డా॥ సోకర్నో, షరీర్ రాజీనామాను ఆమోదించాడు; ప్రతిష్టంభన నెదుర్కొనే నిమిత్తం సోకర్నో అధ్యక్షస్థానంలో వుండే సర్వాధికారాలనూ స్వీకరించాడు. సాధ్యమైనంత త్వరలో కొత్త రిపబ్లికన్ మంత్రివర్గ స్థాపన జరుగుతుంది.

ప్రస్తుతానికి షరీర్ మంత్రివర్గంలో పని చేసిన సభ్యులే డా॥ సోకర్నో అధ్యక్షత కింద మంత్రులుగా పనిచేస్తున్నారు. ఇది కేవలం తాత్కాలికమైన ఏర్పాటు. ఈ తాత్కాలిక ఏర్పాటులో డా॥ షరీర్ రిపబ్లికన్ ప్రభుత్వ విదేశశాఖామంత్రిగా వున్నాడు.

డా॥ షరీర్ ప్రధానామాత్యపదవికి రాజీనామా ఇచ్చాడనే వార్తవినకపూర్వం బటేవియాలోని రాజకీయ పరిశీలకులు ఇండోనీషియా ప్రస్తుత పరిస్థితినిగురించి ఈవిధంగా వ్యాఖ్యానించారు. "ఇప్పుడు మంత్రివర్గంలో ఏవైనా మార్పులు ప్రవేశపెట్టి విధానాన్ని మారిస్తే డచ్చివారితో సైనికసంఘర్షణకు దిగవలసిన అవకాశం ఎక్కువవుతుంది.

గత శరదృతువులో జరిగిన లింగార్జుటి ఒడంబడికను ఆచరణలో పెట్టి డచ్చి సార్వభౌమాధిపత్యంకింద ఇండోనీషియా సమాఖ్యను స్థాపించడానికై చేసిన ప్రతిపాదనల ఆచరణవిషయంలో డచ్చివారికీ ఇండోనీషియన్లకూ అభిప్రాయభేదాలు ఏర్పడినవి.

డచ్చివారు కొత్తగాచేసిన ప్రతిపాదన

[2 పేజీ చూడుడు]

సిల్హెట్ రిఫరెండం: గవర్నర్ ఆర్డినెన్సు

ఓట్లకై బలాత్కరిస్తే శిక్ష: జరిమానా

షిల్లాంగ్, జూన్ 26: రాబోయే సిల్హెట్ రిఫరెండంలో ఏవైనా నేరాలు జరిగితే, శిక్ష చేందుకు అస్సాం గవర్నరు ఒక ఆర్డినెన్సును జారీచేశాడు. ఈ ఆర్డినెన్సు ప్రకారం, లంచాలు ఇచ్చినా, వోటుకై బలాత్కరించినా, దూరుపేర్లతో వోట్లువేసినా, జరిమానానుగానీ, ఒక సంవత్సరం వరకూ శిక్షనుగానీ, లేక రెంటినీగాని విధించవచ్చును. రిఫరెండంలో తమకు అనుకూల పరిస్థితులు ఏర్పడే వార్తలు ప్రకటించినా, ఉపన్యసించినా కూడా ఈ ఆర్డినెన్సు వర్తిస్తుంది. ఇది అస్సాం దక్షిణ మంతటా వెంటనే అమల్లోకి వస్తుంది.

సిల్హెట్ జనాభా సమస్య

సిల్హెట్, జూన్ 25: సిల్హెట్ రిఫరెండం సమీపిస్తున్నకొద్దీ అందరిదృష్టీ సుర్మా లోయపై కేంద్రీకృతమవుతున్నది ఈ లోయలో నూటికి 56 మంది ముస్లింలు వున్నారు. వీరు తూర్పు బెంగాల్‌లో చేరేందుకు నిశ్చయించుకుంటే, లోయలో దక్షిణ భాగాన హిందువుల అధిక సంఖ్యాకులుగా వున్న హతిబారి, బాల్‌భేట్, పథార్‌కండీ, కుల్సురా, కమల్‌గంజ్, శ్రీమంగల్ తాలూకాలు అస్సాంనుంచి విడిపోవాలి అనే విషయంగా ముస్లిం ప్రాంతమైన హైలాకండీ, కచార్ జిల్లానుండి విడిపోతుంది. అందుచేత ఈ విధంగా విభజిస్తే, రెండు ప్రాంతాల్లోనూ ఎవటివర్గంవారు మాజోరంతు వుంటారు. అందుచేత ముస్లిములలో అభివృద్ధిని కోరే జమయత్ ఉల్ ఉలేమావంటి సంస్థల నాయకత్వాన వున్న ముస్లిములు సిల్హెట్‌ను అస్సాంలో చేరవుంచాలని ఆశించినట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తులో చేరడానికి సింధురాష్ట్ర నిర్ణయం

శాసనసభ సమావేశంలో లీగ్ తీర్మానామోదం: కాంగ్రెస్‌పక్ష ప్రాతికూల్యం

కరాచీ, జూన్ 26: సింధురాష్ట్రం పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో చేరవలెనని రాష్ట్ర శాసనసభ ఈ రోజు తీర్మానించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 33 గురు, ప్రతికూలంగా 20 మంది వోటు చేశారు. ఇద్దరు జాతీయ ముస్లింసభ్యులు తటస్థంగా ఉండిపోయినారు. యూరపియను సభ్యులు ముగ్గురున్నూ సమావేశ కార్యక్రమంలో పాల్గొనలేదు.

శాసనసభ అధ్యక్షుడు అసెంబ్లీ నిర్ణయాన్ని ప్రకటించగానే ముస్లింలీగ్ సభ్యులు "పాకిస్థాన్ జిందాబాద్, ముస్లిం లీగ్ జిందాబాద్" అని నినాదాలు చేసినారు.

లోగడరాజ్యాంగపరిషత్తుకు ఎన్నుకొన్నశాసనసభ్యులు ప్రజాప్రతినిధులను నూతన పాకిస్థాన్ రాజ్యాంగపరిషత్తుకు ప్రతినిధులనుగా నిర్ణయించినారు. వీరియందు ఎ. కుద్రూ, యం. హెచ్. గజ్దర్, పీర్ జాబా (ఈముస్లిములున్నూ ముస్లిము ప్రతినిధులు) జయరాందాస్ దౌలత్‌రామ్ (సింధుమైనారిటీప్రతినిధి) వీరి ఎన్నికలుకిందటిసంవత్సరమే బ్రిటిషు మంత్రివర్గ పథకాన్ని అనుసరించి జరిగినవి. ఈ రోజు శాసనసభ సమావేశము కాగానే అధ్యక్షుడు జూన్ 3 వ తేదీ ప్రకటనను కేబినెట్ రాయబారుల తీర్మానాన్ని ప్రతిపాదించినాడు. ఎవరున్నూ ఉపన్యాసాలు చేయలేదు. ముస్లిము లీగు పార్టి సభ్యులు 33 గురు పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో చేరవలెనని ఓటుచేసినారు. దేహారోగ్యము తిన్నగా తీసుకోనందువల్ల ముస్లిము లీగు సభ్యులు ఇద్దరు సమావేశానికి హాజరుకాలేదు. కాంగ్రెసుపార్టి సభ్యులు ఇరవైమందిన్నీ తీర్మానానికి వ్యతిరేకముగా ఓటుచేసినారు. అధ్యక్షుడు ఓట్ల వివరాలను ప్రకటిస్తూ "పాకిస్థాన్ రాజ్యాన్ని ఈనాడు సింధు రాష్ట్రము సమీపించబోతూ ఉంది. ఇందుకు నా అభినందనలు" అని అన్నాడు. సింధు సెక్రటేరియట్ మీద ముస్లిములీగు జండాను కొంతమంది లీగర్లు ఎత్తినారు.

ఈ సమావేశము దీర్ఘకాలము జరగడానికి వీలులేదు.

సింధు గవర్నరు స్వంత సిబ్బందితో సహా జూన్ 30 వ తేదీన బెలూచిస్థాన్‌లో ఉన్న జకురాబాద్ అనే ప్రదేశానికి వెళ్లిపోతాడు. అది సింధు రాష్ట్రమువారి వేసంగి నివాసము.

సింధు రాష్ట్రము నల్గురు ప్రతినిధులే పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు ప్రథమ

(8-వ పేజీ చూడుడు)

'ఆసియా అంతటిలో తొలిస్త్రీరాయబారి'

విజయలక్ష్మికి ఆసఫాలీ అభినందన

వాషింగ్టన్, జూన్ 26: సోవియట్ యూనియన్ భారతరాయబారిగా నియమింపబడినందుకు విజయలక్ష్మి పండిట్‌ను అభినందిస్తూ అమెరికాలో భారత రాయబారి అసఫాలీ ఒక కేబుల్ పంపాడు.

"మీరా పదవిలో నియమింపబడినందుకు నా అభినందనాలు. ఇది మీయొక్క స్వకీయ ప్రజ్ఞనేగాక నారీలోకాన్నికూడా అభినందించదగిన విషయం. ప్రపంచంలో స్త్రీ రాయబారుల్లో మీరు రెండోవారు. అసియాఖండంలో మీరే మొదటి స్త్రీరాయబారి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి ఘనతరమైన కార్యభారాన్ని వహించేందుకు తగినశక్తి మీకుఉండాలనివాంఛిస్తున్నాను"

ఈ శాన్యచైనా విషమపరిస్థితి

తృతీయప్రపంచసంగ్రామ హేతువుకావచ్చునని సన్‌ఫో ప్రకటన

నాంకింగ్, జూన్ 26: ఉత్తర చైనాలో కమ్యూనిస్టులు సాగిస్తున్న పోరాటమువలె చైనా అంతటి మీదా ముందుముందు సాగింపబడే పోరాటానికి నాంది మాత్రమే అని చైనా మిలిటరీ నాయకులు భావిస్తున్నారు. చైనాలో సత్వర శాంతి నిర్మాణం అసాధ్యమని వీరు నిరుత్సాహం కూడా ప్రకటిస్తున్నారు.

అయితే చైనాప్రభుత్వం కమ్యూనిస్టుదాడులను ఎదుర్కోవడానికి అన్ని ప్రయత్నాలూ చేస్తూనే ఉన్నది. ఇది వరలో సైనికపదవులను అధిష్ఠించుకుంటున్నకుటుంబాలనుంచి కూడా నిర్బంధసైనికకార్య క్రమాన్ననుసరించి యువకులను, సైనికులనుగా చేరుపోంది. చాలమంది సైనికులు పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారని పీపింగుపత్రికలు వ్రాస్తున్నాయి.

మంచూరియాలో చైనాప్రభుత్వ స్థితి

(3 వ పేజీ చూడుడు)

బ్రిటిషువారు నిరాలస్యంగా వెళ్లిపోవలెను

ప్రార్థనసభలో గాంధిజీ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 26: "బ్రిటిష్ సైనికులు నిజముగా భారతదేశమునుండి ఉపసంహరించుకొనినప్పుడు తమ నెత్తిపై నుండి గొప్ప భారము తొలగిపోయినట్లు భారతీయులు తలచెదరు. భారతదేశమునకు శాంతి ప్రసాదించుటకు గాను భారతదేశములో తిష్ఠవేయు ఆసక్తిని ఆఖరు నిమిషమువరకు బ్రిటిషువారు నిరోధించెదరని ఆశించుచున్నాను. ఎన్నడూ వారు భారతదేశమునకు శాంతి నల్ల చేకూరు వరప్రసాదములను ఒసంగి యుండలేదు. ఈ విషయములను నేను వారిచే ఒప్పించ గలిగినయెడల యెంత బాగుండును?"

అని నేటి ప్రార్థనానంతరసభలో టపా

(2 వ పేజీ చూడుడు)

బారత లక్ష్మీ బ్యాంకు లి॥
హెడ్డాఫీసు:-మచిలీపట్నం.
బ్రాంచీలు:-కాకినాడ, గవర్నరుపేట (బెజవాడ), రామారావుపేట (కాకినాడ) బొబ్బిలి, బెజవాడ, గుడివాడ, గూడూరు, సరసాపురం, నూజివీడు, రాజోలు.
మద్రాసు 15-ఎ, ఆర్మీనియన్ వీధి,
చైర్మన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్సు:- రాజా ఆఫ్ బొబ్బిలి, K. C. I. E.,
సీజన్ డిపాజిట్లు
3 మొదలు 6 నెలల వాయిదాతో, 30-9-47 తేదీకి మించకుండా
సాలుకు 3% మొదలు 3½% వడ్డీతో అన్నిబ్రాంచీలలోను అంగీకరించబడును.
వివరములు ఏ బ్రాంచీలోనైనను తెలిసికొనవచ్చును

అద్భుత భయానకఘట్టాలతో ప్రేక్షకలోకము నుర్రూతలూగించే తమిళచిత్రరాజము
జూపిటర్ వారి
రాజకుమారి
తారాగణం:
ఎస్. బాలయ్య, స్వామినాథన్, మాలతి, తవమణి.
28-6-47 మొదలు
3-వ వారము
ఈ క్రిందికేంద్రాలలో
బెజవాడ — శ్రీలక్ష్మి
రాజమండ్రి — మినర్వా
కాకినాడ — మెజిస్టిక్
బందరు — సరస్వతి
గుంటూరు — న్యూ టిటోలో
2-వ వారం.

మరి మీరెప్పుడు చూస్తారు?
డిస్ట్రిబ్యూటర్సు:
పూర్ణాపిక్చర్సు, బెజవాడ - గుంటకల్లు.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ ఆషాఢ శు॥ దశమి
శు॥ దశమి జూలై 28 శనివారం
శు॥ దశమి ఉ 6-20 స్వాతి 9-8 వర్జ్యం
రా 3-9 ల 4 54 శు.

1947 సం॥ జూలై 29 ఆదివారం
శు॥ ఏకాదశి ఉ 7-26 విశాఖ రా 1-15 వర్జ్యం
రా 3-40 ల 5-26 శు

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ ఆషాఢ శు॥ నవమి
శనివారము

వైస్రాయి కర్తవ్యము

మే 16 వ తేదీ అమాత్య పథకమును అంగీకరించియు, ఆ పథకమునను సరించి ఏర్పడిన రాజ్యాంగ పరిషత్తులో పాల్గొన ముస్లింలీగు ప్రతినిధులు నిరాకరించినందున, ముస్లిం ప్రాంతములు కొన్ని పరిషత్తు తయారుచేయు రాజ్యాంగమును అంగీకరింపమని ప్రకటించినందునను, భారత యూనియన్‌లో చేర సమ్మతింపని ప్రాంతముల భారత దేశమునుండి వేరుచేసి, ఆ ప్రాంతముల రాజ్యాంగ రచనకు ప్రత్యేక పరిషత్తును నెలకొల్పుటకు బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించుకొనెను. ఆ నిర్ణయమును, భారత ప్రజానీకపు అభిప్రాయము తెలుసుకొనవలసిన అవసరమును గుర్తింపకనే అమలు జరుపు చున్నది. ఈ పట్టుదల, ఆత్రము మే 16 వతేదీ పథకము విషయమై బ్రిటిష్ ప్రభుత్వము వారు ఎందుకు చూపలేదో కాలమే నిర్ణయింపవలెను. ఒకతెగ సహాయ నిరాకరణ కారణముగ, దేశ విభజనకైనను సందేహింపని ప్రభుత్వము ఇప్పుడు ఒక రాష్ట్రమున అత్యధిక సంఖ్యాకుల ప్రతినిధులు సమ్మతింపక పోయినను తమ పథకమును అమలు జరుపుట విచిత్రముగను కన్పించుచున్నది. భారత దేశ భవిష్యత్తును నిర్ణయించుకొనవలసిన వారు భారతీయులేనని బ్రిటిష్ కన్సర్వేటివ్ నాయకులు చర్చిల్, అమెరి మొదలు కార్మికనాయకులు అట్లీ, క్రిప్స్‌లవరకు అంగీకరించిరి. దేశము విషయమై వారు చేసిన సిద్ధాంతమునె దేశములోని వివిధ ప్రాంతములకును వర్తింప జేయుచుండిరి తమకు అదే సిద్ధాంతమును వర్తింప చేయవలసినదని సరిహద్దు రాష్ట్రి ప్రజలు కోరుచుండిరి బ్రిటిష్ ప్రభుత్వము అందుకు సమ్మతింపలేదు.

మే 16 వ తేదీ పథకము విషయమున ముస్లింలీగును తృప్తిపరచుటకు రాష్ట్రవర్గీకరణమును తెచ్చిపెట్టి, రాష్ట్రముల సమ్మతిని తెలుసుకొనకనే అస్సాం రాష్ట్రమును బెంగాల్ రాష్ట్రముతోను పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రమును పంజాబు, సింధు, బెలూచిస్థాన్‌లతోను చేర్చిరి. ఈ నిర్బంధ వర్గీకరణమె మే 16 వ తేదీ పథకమునకు 'గుదిబండ' యైనది. నేటి విషాద పరిస్థితులకు హేతువైనది. అట్టిలోపమె జూన్ 3 వ తేదీ పథకమునందును గలదు. పంజాబ్, బెంగాల్, సింధు, బెలూచిస్థాన్‌లన్నింటి విషయమై అనుసరించిన విధానమును సరిహద్దు రాష్ట్రముల విషయములోను అనుసరించక అందుకు భిన్నమైనట్టి, రాష్ట్రి [illegible] విధానమును అనుసరించిరి. సరిహద్దురాష్ట్రమున జూన్ 3 వ తేదీ ప్రకటననాటికి లీగు మంత్రివర్గమె ఉండుట తటస్థించిన ఇప్పటి వలె "రిఫరెండం"జరుపుటకుగాక, ఇతర ముస్లిం రాష్ట్రములలో వలెనే శాసనసభ అభిప్రాయమును మాత్రము తెలుసుకొని తృప్తి చెందెడివారు. అధ్వష్టవశాత్తు అధికార సంపాదనకు ముస్లింలీగ్ జరిపిన కృషి ఫలించలేదు. పఠానులకు ముస్లింలీగులో విశ్వాసములేదు. ఆ విషయము గత సంవత్సరము జరిగిన ఎన్నికలలో స్పష్టముగ వెల్లడియైనది.

పఠానులు పాకిస్థాన్ ప్రతికూలురని గత ఎన్నికలు స్పష్టము చేయుటె గాక, మంత్రివర్గమేర్పడిన నాటినుండి లీగువారు జరిపిన ఉద్యమ వైఫల్యముకూడ విదితము చేసెను. రాష్ట్రి శాసనసభలోని 50 స్థానాలలో ముస్లింలీగుకు 17 స్థానములు మాత్రమే లభించినవి. కేవలము ముస్లిం నియోజకవర్గముల ఫలితములనే గణించినను పాకిస్థాన్‌వాదులు పరాజయము పొందినట్లే స్పష్టమగుచున్నది. ముస్లిం వోటరులు 3,56,776 మందిలో ముస్లింలీగు అభ్యర్థులకు 1 47,880 వోటర్లుమాత్రమే తమ వోట్లు నిచ్చిరి. కాంగ్రెసు అభ్యర్థులకు 2,08,896 వోట్లు వచ్చినవి. రెండు నియోజకవర్గములలో లీగ్ అభ్యర్థులను జాతీయముస్లిం అభ్యర్థులు గెలిచిరి. ఈ నియోజకవర్గములలో వోట్లువేసిన 12,533 మందిలో లీగు ప్రతినిధులకు 3,782 మందిమాత్రమే వోటుచేసిరి. ఎన్నికలకు పూర్వము లీగు అధ్యక్షులు జిన్నాగారు ఇతర ప్రముఖనాయకులు రాష్ట్రమున తీవ్రప్రచారము జరిపిరి. "ఇస్లాం మతమునకు ప్రమాద మేర్పడినది" అని లీగు నాయకులు నినాదములు చేసిరి. కాని పఠానులు ఐక్య భారతదేశమునకే తమ సమ్మతిని తెలిపిరి.

ఇట్టి పరిస్థితులలో కాంగ్రెస్ నాయకులు "రిఫరెండం" ఫలితము తమకు ప్రతికూలముగ నుండునను భయ, సంశయములతో బహిష్కరణకు తీర్మానించుకొని రనుట ఏ మాత్రము సబబుగాదు. కాంగ్రెసు నాయకులు ఈనిర్ణయం చేయుటకు గల కారణములను ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్‌గారు ఈ మాసము 24 వ తేదీన చేసిన దీర్ఘ ప్రకటనమున విస్పష్టముగ తెలిపియుండిరి. ప్రస్తుత పరిస్థితులలో రిఫరెండం జరుపుటవల్ల సంభవింపగల దారుణ ప్రమాదముల నివారించుటకు, మతము పేరిట పఠానులవిభజించుట కిష్టము లేక, సరిహద్దు నాయకు లిట్టి నిర్ణయమునుచేసిరి. 1930లో కాంగ్రెస్‌లో చేసినదిమొదలు నేటివరకు వారు అనుసరించుచు వచ్చిన విధానముసే 'రిఫరెండం' బహిష్కరణ విషయమునను అనుసరించిరి. బ్రిటిషు ప్రభుత్వ జూన్ 3 వ తేదీ ప్రకటనమును ప్రతిఘటించుటకు వారికి ఇతరమంటె వేరు మార్గములేదు. సత్యాగ్రహ, సహాయనిరాకరణాస్త్రముల ప్రయోగించి "బ్రిటిషు పన్నాగము"ను ప్రతిఘటించుటకు వారు తీర్మానించుకొనిరి. ఒక ప్రధాన రాజకీయపక్షము, రాష్ట్రి ప్రజలలో ఆత్యధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యము వహించుచున్న పక్షము, రిఫరెండంను బహిష్కరింప తీర్మానించుకొనినప్పుడు ప్రజాస్వామిక సూత్రముల ననుసరించియే గాక, లీగు విషయమై తామనుసరించుచుండిన విధానమునకు అనుగుణ [illegible] బ్రిటిషు ప్రభుత్వ మీ రిఫరెండంను రద్దు చేయవలెను. పఠానులు స్వతంత్ర పఠాన్ రాజ్యమును కోరుకొనెదరో లేక భారతఅధినివేశములలో నొక దానిలో చేరదలచెదరో తెలుసుకొనుటకు వీలుగ తిరిగి రిఫరెండం జరుపవలెను.

అట్లుగాక, బ్రిటిష్ ప్రభుత్వం జూన్ 3 ప్రకటన ప్రకారమె నడుచుకొనదలచిన, తిరిగి రాష్ట్రి శాసనసభ ఎన్నికలు జరుగవలసియుండును నేటి రాష్ట్రి శాసనసభ ఎన్నుకొన్నట్టి రాజ్యాంగ పరిషత్తు సభ్యులు పాకిస్థాన్ పరిషత్తులో పాల్గొన నిరాకరింపవచ్చును. రాష్ట్రి శాసనసభ సమావేశమై, లోగడ అస్సాం ఇప్పుడు సింధు శాసనసభలు చేసినట్లే సరిహద్దు ప్రతినిధులు స్వతంత్ర పఠాన్ రాజ్యస్థాపనకు కృషి చేయాలని తీర్మానించవచ్చును. అప్పుడు పరిషత్తు సభ్యులు వారిని ఎన్నుకొనిన వారి ఆదేశమునకు విరుద్ధముగ పనిచేయలేరు. అంతే గాక, ఇప్పటి ప్రతినిధులు మే 16వ తేదీ పథకమున నిర్వచనమైన ఐక్య భారత రాజ్యాంగ నిర్మాణమునకు కృషి చేయవలసియున్నది. వారందుకు వ్యతిరేకమైన పద్ధతిని అనుసరింప వీలు లేదు. ఇందువల్ల ఏర్పడు ప్రతిష్టంభనమును పరిష్కరించుటకు రాష్ట్రి ఎసెంబ్లీని రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరుపవలసియుండును. తిరిగి ఎన్నికలలో కాంగ్రెసు విజయమందిన ప్రతిష్టంభన పరిష్కారమగుటకు బదులు పరిస్థితులు మరింత క్లిష్టమగును. వైస్రాయి లార్డ్ మౌంట్‌బాటన్, లీగు అధ్యక్షులు జిన్నాగారు ఈ పరిణామమును గుర్తించి రిఫరెండం అంశముల విస్తృతం చేయుట మంచిది. జిన్నాగారిందుకు సమ్మతింపరని లోగడ కాంగ్రెసు నాయకులు జరిపిన సంప్రతి పుల వైఫల్యమె స్పష్టము చేసినది. అట్టి పరిస్థితులలో వైస్రాయి తనకైతాను సబబైన నిర్ణయమునకు వచ్చి అమలు చేయుట సరిహద్దు ప్రజల క్షేమమునకే గాక భారతదేశ క్షేమ భద్రతలకును అవసరము

గాంధిజీ ప్రసంగం

(ఆ॥ శేజీ తరువాయి)

ద్వారా వచ్చిన ప్రశ్నలకు సమాధానమొసగుచు గాంధిమహాత్ముడు ప్రకటించెను.

నేటిసభ్యాన్నాము తాను రాజప్రతినిధిని చూచి వాటాడిన విషయమై గాంధి మహాత్ముడు ప్రస్తావించుచు యిట్లనెను:- అతనినుండి నాకేమి లభించినదో తెలిసికొన బహుశః సభాసదులు ఆతురత జెందుచుందురు. ఆతనికి యేదో యిచ్చుటకు గాని. ఆతనినుండి యేదో పుచ్చుకొనుటకు గాని, నేను ఆయనవద్దకు వెళ్లియుండలేదు రాజప్రతినిధి సర్వశిక్షుల కృషి చేయుచున్నాడని నేను భావించుచున్నాను. ఈ కారణంచేత భారతదేశమునకు నేను చేయుటలో కలిగిన దీర్ఘానుభవమును పురస్కరించుకొని నాచేత్తనంతవరకు ఆయనకు సలహానిచ్చుట నావిధియై యున్నది. ఇతరుల గుణదోషములను విచారించి నిర్ణయముగా వించుట మన పనికాదు. మానవుల హృదయములయందలి భావముల నెరుంగువాడు, ఒక్క భగవంతుడు మాత్రమే. అశుగుకు సత్యమె జయించక తప్పదు. అసత్యము కనుగొనబడును. తనవిధులను నిర్వర్తించుట ప్రతివానికర్తవ్యమై యున్నది.

ప్రశ్నలకు సమాధానములు

ప్రతిదినము తన టపాలోవచ్చు ప్రశ్నలలో కొన్నిటికి సమాధాన మొసంగుటకు మహాత్ముడు నేటి ప్రార్థనానంతరోపన్యాసమును వినియోగించెను పృచ్ఛకు లనేకులు వేసిన ప్రశ్నలకు (పిలిలో పత్రికా ప్రతినిధులకూడ కలరు) సమాధాన మివ్వజాలనందుకు ప్రప్రథమమున మహాత్ముడు క్షమాపణ వేడి ఇట్లనెను:- శేతాబ్దులవైగా బ్రిటిషు సైనికులపై ఆధారపడుచున్న మనము యిప్పుడు వారు వారాకాలు గా వెళ్లిపోయినప్పుడు యెట్లు జీవించగలము? ఈ ప్రశ్న యెప్పుడూ లేనిదే. ఈ ప్రశ్న నే [illegible] "మీ రిప్పుడు మీ స్వాతంత్ర్యమునకు మీరు అనర్హులు కాగలరు" అని యడుగుట యగును. అనేక సంవత్సరముల క్రిందట నే నీ ప్రశ్నకు సమాధానమొసంగి యుంటిని ఆ సమాధానమునే ఈ నాడు గూడ యిచ్చెదను. బ్రిటిష్ సైనికులు నిజముగా భారతదేశమునుండి ఉపసంహరించుకొని నప్పుడు భారతీయులు తమ నెత్తిపైనుండి గొప్పభారము తొలగినట్లు భావింతురని నేను నిస్సంశయముగా చెప్పగలను. ఆంతరంగిక సంక్షోభము, పరస్పర అవిశ్వాసము ప్రబలియున్న ఈసమయమున కొద్ది కాలము వారు యిబ్బందిపడుదురుగు, కాని గాలి వెలుతురు లేనిగదిలో నుండి ఒకానొకని బయటికి తీసికొని వెళ్లిన యెడల అతని కెంతహాయి చేకూరునో భారతీయులకు గూడ అంత హాయి చేకూరును. అహింసా దృష్ట్యా మాత్రమే గాక హింసాదృష్ట్యా గూడ నేనీ విధముగా చెప్పుచున్నాను. నిస్సహాయముగ పరాత్రయము నుండి మనము విముక్తులము కావలసి యున్నది. మనలో మనము అటోయిటో తేలువరకు పోరాడుట సైతము నేర్చుకొన వలసియున్నది. ఇది సూర్యరశ్మి. కాని ప్రస్తుత నిస్సహాయస్థితి కంటె అది యెంతో మేలు. ప్రస్తుత హింసా మహమ్మదీయ విద్వేషము కృత్రిమమైనది. అది జానంతట అదియేనశించును. ఈ వ్యాధి విద్యాధికుల నావేశించుట అత్యంత శోచనీయము. విద్యాధికుల నావేశించినంత మాత్రమున దానికి గౌరవము చేకూరదు. విద్యాధికులు గౌరవము గోల్పోవుచున్నారు. వారిలో కొందరు విప్లవోదయ సమయమును చూచుటకు జీవించి యుందురు. అప్పుడు వారు తమ అవివేకమునకు తామే నవ్వుకొనెదరు. భారతదేశమునకు శాంతి ప్రసాదించుటకుగాను భారతదేశములో త్వరవేయు అవకాశిని బ్రిటిషువారు, ఆశగు నిమిషము వరకు నిరోధించెదరని ఆశించుచున్నాను. శాంతివల్ల చేకూరు వరప్రసాదములను వారు యెన్నడు భారతదేశమున కొంగియుండలేదు లార్డు హాలీఫాక్స్ లార్డు ఇర్విన్ అను పేరుతో భారత రాజప్రతినిధిగా నున్నప్పుడు చరిత్రాత్మకమగు ఒక సమయమున చెప్పినమాటలను జ్ఞాపకముకు. బ్రిటిషువారు భారతదేశమునకు ప్రసాదించినది 'స్మశానవాటికయందలి శాంతియని ఆయన చెప్పియుండెను

మరియొక ప్రశ్న యిది: 'మీ అహింసకంపుట్టుటలేదా? ఇందుకు నేనొసంగు సమాధానమేమనగా, భారతదేశములో లాహోరు, అమృతసరము మున్నగు నగరములయందు ప్రదర్శింపబడుచున్న అవమానకర అనాగరిక దౌర్జన్య దుర్గంధము మధ్య అహింసా సుగంధము మనస్సెన్నడు పరిమళింపని విధమున పరిమళించుచున్నది నాదేశీయులను జూచి, వారు హిందువులైనను సరే, మహమ్మదీయులైనను సరే నేను లజ్జించుచున్నానని చెప్పుటకు చింతిల్లుచున్నాను. నేను అతని శత్రువును. అతడు వారు శత్రువులని చెప్పుకొనుచున్నంత మాత్రమున యెవ్వరు యెవ్వని శత్రువూ కారు. హిందువులు, అంతకంటె మనుచిమాట పవర్ణహింసువులు, మా శత్రువులు అని కాయడీ అజామ్ అనన్నా చెప్పి ఇస్లామ్‌పర అపచారము గావించెనని నే నెరుంగుదును. జిన్నాగారి పుల్లాయినే హిందువులు ధరింపకుండా భారతదేశమును ప్రేమించు వారగుటచే స్వార్థరహిత బుద్ధితో మెలంగి, ధైర్యముగా ప్రవర్తించి తాము ప్రతి భారతదేశమునకు మిత్రులని బుజువు చేసెదరుగాక యని పవర్ణ హిందువులన బరగువారిని కోరుచున్నాను. వెట్టి ఆవేశము మహామారివలె వ్యాపించు ప్రమాదము కలదు. పాకిస్థాను లభ్యమైనదిగదా! ఇప్పుడు కాయడీ అజామ్ యెందుకు సుఖంగా నుండకూడదు? లేక మనము ప్రతి నరానికి ఎగబ్రాకి కళము లోనికి తీసికొని రావీలు లేనట్టిదిగా నున్నదా? అది ఆటంబాంబు వంటిదా? దాని కంటె ఘోరమైనదా? కండ్లున్నవారు దానిని చూచి భారతదేశము పాము చుట్టవంటి విషపూరితమగు చుట్టలో తగుల్కొనక పూర్వమే దానిని వారించెదరుగాక!" - అ. ప్రె.

హైదరాబాదులో ఉప్పుధర హెచ్చింపు

హైదరాబాదు (నైజాం), జూలై 27: నిజాం సంస్థానకాంగ్రెసుసభ జూలై నెల 17-నేటిని సమావేశమై రాజకీయ వ్యవహారములగూర్చి చేసిన తీర్మానము ముద్రింపబడినది. ఈ ముద్రిత ప్రతులు 10 వేలు మద్రణాలయములందు ఉండగా, సుల్తాన్‌బజారు పోలీసువారు, యీనెల 25, 26 తేదీలలో వశపరచుకొనిరి.

గత రెండు దినములనుండియు హైదరాబాదులోను, సికిందరాబాదులోను ఉప్పుధర హెచ్చినది. ఈ సందర్భములలో అనేకపుకొట్లు అనగా ప్రజలు గుమిగూడుటవల్ల ధనవంతులు చాలామంది విశేషంగా బస్తాలు కొనుచున్నారు. ఈ పుకారులన్నియు నిరాధారమని అధికారవర్గముల ద్వారా తెలియుచున్నది. త్వరలోనే పరిస్థితులు చక్కబడగలవు. స్వ. వి.

జమీందారీల్లో భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టేందుకు ఆర్డినెన్సు

రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక గెజెట్ ప్రకటన

చెన్నపురి, జూలై 27: మద్రాసు గవర్నరుగారు ఈ క్రింది ఆర్డినెన్సును ప్రత్యేక గెజెటుద్వారా జారీచేసినారు.

శాసనసభ సమావేశంలో లేనందువల్లనూ, గ్రామకంఠాలు, ఆడవులూ, ప్రయివేటుభూముల విచక్షణ లేకుండా అన్యాక్రాంతం చేయకుండా ఆపడానికి భూమి శాసనం వచ్చేలోపున 1935 భారతప్రభుత్వచట్టం 88 వ సెక్షనుకింద సెక్షను (1) క్లాజు బి ప్రకారము మద్రాసు గవర్నరుగా రీక్రింది ఆర్డినెన్సును జారీచేయుచున్నారు. (1) మద్రాసు ఎస్టేట్సు గ్రామకంఠం, ఆడవులు, ప్రయివేటు భూముల అన్యాక్రాంత నిషేధ ఆర్డినెన్సు అని ఇది పిలువబడును.

(2) 1908 మద్రాసు ఎస్టేటుల్యాండ్సు యాక్టు వర్తించు అన్ని ఎస్టేట్లకు ఇది వర్తించును.

(3) ఇది వెంటనే అమలులోకివచ్చును

(4) ఎస్టేటు, భూస్వామి, ప్రయివేటుభూమి, రాయితీభూమి అను పదములు నిర్వచనము 1908 ఎస్టేటుల్యాండు ఆక్టులోనిదే.

(5) గ్రామకంఠం అనగా ఎస్టేటుల్యాండు ఆక్టు సెక్షను 8, క్లాజు16 సబ్‌క్లాజు (బి) లేక క్లాజు (డి) లో తెలిపిన నిర్వచనమే వర్తించును.

(6) అడవి భూమి అనగా ఊరికే ఉన్న బంజరు భూమి, చెటు, పొదలు, పచ్చికలు ఉన్నది లేదా గెజెటులో ప్రభుత్వం ప్రకటించునది.

(7) అవిభక్త ఎస్టేటు అనగా 1904 మద్రాసు అవిభక్త ఎస్టేటు ఆక్టు షెడూలులోఉన్నది, లేదా, అవిభక్త ఎస్టేటు అని తర్వాత ప్రకటింపబడినది, లేదా శాసనసభ చట్టముద్వారా ప్రకటింపబడినది.

(8) ప్రస్తుతము అమలులో ఏ శాసనమున్నను, ఏభూస్వామిగాని రాయితీభూమిని అన్యాక్రాంతం చెయ్యడంగాని, అమ్మడంగాని, తనఖీకివ్వడం కౌలుకివ్వడం గాని జరుపరాదు.

(9) గ్రామకంఠంలోని గ్రామకంఠంగాని, అడవిభూమినిగాని పై విధముగా జరుపరాదు.

(10) ఎస్టేటు అవిభక్తమని రాష్ట్రి ప్రభుత్వము ఫోర్టుసెంటు జార్జిగెజెటులో ప్రకటించినదిగాని, లేదా ఆ ఎస్టేటులోని ఏ ప్రయివేటు భూమిగాని.

అటుల ప్రకటింపబడిన భూమి రెండేళ్లకుమించి కౌలు కివ్వని పక్షమున.

(11) దీనిని ఉల్లంఘించిన వారికి రెండేళ్ల శిక్ష లేక, రు॥ వేల రూపాయల జరిమానాగాని లేదా రెండుగాని విధించబడును.

1898 క్రి. ప్రొ. కోడ్లు దీనికి విరుద్ధముగా నున్నను ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు ఎవ్వరూగాని ఒకవెయ్యిమించి జరిమానా వెయ్యవచ్చును.

(12) జిల్లాకలెక్టరు అనుమతి లేందే ప్రాసిక్యూషను చెయ్యరాదు.

(13) రాష్ట్రి ప్రభుత్వంయొక్క గాని, జిల్లాకలెక్టరు యొక్క గాని చర్యకు న్యాయస్థానములో ప్రశ్నించుటకు అధికారము లేదు.

(14) ఆర్డినెన్సు నిబంధనలు అమలుచేయుటలో ఏమైన ఇబ్బందివచ్చినచో, రాష్ట్రి ప్రభుత్వము, దానిని నివారించుటకు ఏమైనను చెయ్యవచ్చును.

(సం) ఆర్చిబాల్డ్ వైవే,
మద్రాసు గవర్నరు.

రెవిన్యూ మంత్రి ప్రకటన

చెన్నపురి, జూలై 27: ఎస్టేటు భూమి అన్యాక్రాంత నిషేధాజ్ఞను గురించి రెవిన్యూ మంత్రి గౌ॥ త్రికళా వెంకట్రావుగారు ఈ క్రింది ప్రకటన చేయుచున్నారు.

ప్రభుత్వ కార్యకలాపాలకు సరళరీతిలో వర్తింపచేయు నిమిత్తం గవర్నరు ఆర్డినెన్సు జారీచేయు అధికారమును వినియోగించుట చాలా అరుదు. దేశంలో శాంతిని కాపాడు నిమిత్తం ఇతరులలో మనదేశంలో పాలకులు తమ ఇచ్ఛానుసారం ఈ ఆజ్ఞలను ప్రయోగించినారు. ముఖ్యంగా జాతీయ స్వాతంత్ర్య సాధనకై జరిగిన ఆందోళనల సమయంలో వీనిని ప్రయోగించినారు ఈనాడు రాజకీయరంగం పూర్తిగా రూపాంతరంపొందినందున స్వాతంత్ర్యమును పొందనున్నాము. అందువల్ల ప్రత్యేకాధికారములు దేశంలో జనసామాన్యం ఉపకారార్థం వినియోగింపబడవలెను.

జమీందారీ శాసనం అమలు జరిగేలోగా చెన్నరాష్ట్రంలోని ఎస్టేట్లలో సాముదాయిక భూములు, అడవులు, పటాల అన్యాక్రాంతమును జరగకుండా చేయుటకుగాను ప్రస్తుతపు ఆజ్ఞ (ఆర్డినెన్సు) ఉద్దేశించబడింది. ఇట్టి అన్యాక్రాంతములు సంబంధించి అనేక ఫిర్యాదులు చేసినట్లునూ, అట్టివానిని నివారించుటకు ప్రభుత్వం తీవ్రదృష్టి తీసుకోగలదనీ నేను బహిరంగ ప్రకటనలు చేసియున్నాను.

జమీందారీలను రద్దుచేయు ఉద్దేశ్యంతో సిద్ధంచేయబడిన శాసనమునకు భయపడికొందరు భూమి యజమానులు, దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకొనే పద్ధతి అవలంబించుచున్నారు. కొన్ని జమీందారీ ప్రాంతములలో భూములలో ఉన్నవారిని బలవంతంగా తొలగించుచున్నట్లు, తోపులను నరికివేయుచున్నట్లు సాముదాయిక భూములకు పట్టాలను మంజూరుచేయుచున్నట్లు, శాశ్వత పైసలూపద్ధతి ఇంపార్టిబుల్ ఎస్టేటను పట్టాలతో జతపర్చుచున్నట్లు ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు వచ్చినవి. వీనిని అరికట్టుటకు సంకేతమాత్రంగాఇచ్చిన హెచ్చరికలు మన్నింపబడలేదు. శాసనసభ సమావేశంలో లేదు. కావలసిన శాసనాలు శాసనసభలో ప్రవేశపెట్ట వీలుపడలేదు. అందువల్ల ప్రభుత్వం తమ బాధ్యతపైనే ఈ ఆజ్ఞను జారీచేయవలసిందిగా గవర్నరుకు సలహా ఇచ్చిరి.

(1) ఏ భూయజమానిగాని తన ఎస్టేటులోని సాముదాయక భూములను, తోపులను అమ్ముట, తనఖాపెట్టుట, గైతువారీ పట్టాగామార్చుట, కౌలుకు ఇచ్చుట మొదలగు పద్ధతులపై అన్యాక్రాంతము చేయరాదనీ,

(బి) ఎస్టేటు అవిభక్తమని రాష్ట్రి ప్రభుత్వము ఫోర్టుసెంటు చార్జిగెజెటులో ప్రకటించినదిగాని, లేదా ఆ ఎస్టేటులోని ఏ ప్రయివేటు భూమిగాని

అటుల ప్రకటింపబడిన భూమి రెండేళ్లకుమించి కౌలు కివ్వని పక్షమున.

అని ఆర్డినెన్సు విధించుచున్నది.

ఇందులో మొదటి భాగం స్వయంవిదితమే. సాముదాయక భూములనగా ఏవో ఎస్టేట్స్ లాండ్ ఆక్టు, అడవులనగా ఏవో ప్రిజర్వేషన్ ఆఫ్ ప్రైవేట్ ఫారెస్ట్స్ ఆక్టు (1946) వివరించినవి. అందు పల్లె భూములలో ఉన్నవారి సాముదాయిక హక్కులు, పారంపర్య హక్కులు శాసనంవల్ల అన్యాక్రాంతము కాకుండా కాపాడబడుచున్నవి. పట్టాలకు సంబంధించినంతవరకూ ఈ ఆజ్ఞ ఇంపార్టిబుల్ ఎస్టేట్లకు, ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటించు భూములకు మాత్రమే వర్తించును. ఎస్టేట్లలో "స్వంతకమతాలు" ఎంతవరకూ ఉన్నవో ప్రభుత్వానికి వివరాలు లేవు. కొన్ని ఎస్టేట్లలో అట్టి భూములు అధికంగాలేవనీ, కొందరు భూమి యజమానులు వారిని అన్యాక్రాంతము చేయు యత్నించడం లేదనీ ప్రభుత్వానికి తెలుసును. కాని జమీందారీల రద్దుశాసనమునుండి తప్పించుకొనుటకుగాను కొన్ని ఎస్టేట్లలో "స్వంత కమతాలు" అన్యాక్రాంతము చేయుట చురుకుగా సాగుతున్నవి. పై ఆజ్ఞ ననుసరించి ఇప్పుడు ప్రభుత్వం ఏ ఇంపార్టిబుల్ ఎస్టేట్లనైనా ప్రకటించి స్వంత కమతాల అన్యాక్రాంతమును నిరోధించుటకు అధికారము వచ్చినది.

ఈ ఆర్డినెన్సువల్ల మన లక్ష్యాలు సిద్ధించగలవనీ జమీందారీల రద్దులోగ ఇది అండగా ఉండగలదనీ నా తలంపు. ఇంతవరకూ జరిగిపోయిన వానికి ఆర్డినెన్సును అమలు పరచుటకు వీలు లేదు. కాని శాసనమునుండి తప్పించుకొనుటకు అన్యాక్రాంతము లొనర్చిన భూములకు శాసనమును వర్తింపచేయవలసిన అవసరమునుపరించి ప్రభుత్వం ఆలోచించగలదు.

ఈ సందర్భంలో నేనొక హెచ్చరిక చేయుచుంటి. ప్రమాదకరమైన రాజకీయ దర్శనాలగల కొందరి ప్రోత్సాహంపై కొందరు భూములలోఉన్న గైతులు బలవంతాన ఎస్టేటుభూములను, కొన్ని కొన్ని గైతువారీ పట్టాభూములనుకూడా ఆక్రమించు కుంటున్నారని ప్రభుత్వానికిసమాచారం తెలియుచున్నది. ఇట్టి చర్యలను ప్రభుత్వం ప్రజలుకూడా తీవ్రంగా ఖండించాలి. ఆయాప్రాంతాల శాంతిని కాపాడుటకు ప్రభుత్వం కనుచర్యలుతీసుకోగలదు.

ప్రభుత్వం తలపెట్టిన ఆర్థిక, సాంఘిక సంస్కరణల ద్వారా ఇతరుల ఆస్తులను ఆక్రమించుకొను హక్కును ఎవరికీ ఇవ్వరు. అందువల్ల అట్టి చర్యలకు దిగవద్దని వారికి విజ్ఞప్తి చేయుచున్నాను. గైతులు చిరకాలంనుంచి పడుకున్న భూములను తొలగించ నికి తగు చర్యలు తీసుకోగలదని వారికి విజ్ఞప్తిచేయుచూ, ప్రభుత్వ కార్యకలాపాలకు సహకారం చేయవలసిందని వారిని కోరుచున్నాము.

షరీఫ్ రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

లను డా॥ షరీఫ్ అంగీకరించకపోవడంవల్ల ప్రతిష్టంభన తొలగవచ్చునన నేనే ఆశ పొడచూపింది.

డచ్చివారి కొత్త ప్రతిపాదనలకు ఇండొనీషియా రిపబ్లికన్ ప్రభుత్వం తరఫున అధ్యక్షుడు డా॥ సోకర్నో ఈరోజు కొత్త సమాధానాన్ని తయారుచేస్తున్నాడు.

డా॥ సోకర్నో తన సమాధానంలో ఏ ఎదురు ప్రతిపాదనలను చేయబోతున్నదీ స్పష్టంగా తెలియడంలేదు డా॥ షరీఫ్ డచ్చి వారితులను ఆమోదిస్తూ పంపిన సందేశాన్ని సోకర్నో తోసిపేస్తున్నట్లు తెలియజేస్తాడని నమ్మకంగా తెలుస్తున్నది. తాత్కాలిక ప్రభుత్వంపై డచ్చి గవర్నర్ జనరల్ వాన్ మూక్‌కు ఏ విధమైన ఆధిపత్యమూ వుండరాదని ఈ కొత్త సందేశంలో స్పష్టపరచవచ్చు. ఆవరణలో రిపబ్లికన్ ప్రభుత్వ సర్వస్వతంత్ర ప్రతిపత్తికి ఏ విధమైన భంగమూ వుండరాదని హెచ్చరిక చేస్తారు

డాక్టర్ సోకర్నోయే బాధ్యత వహింపవచ్చు

జొగాకార్తా, జూలై 27: ఇండొనీషియన్ ప్రధాని సుల్తాన్ షరీఫ్ అధ్యక్షుడు సోకర్నోకు గతరాత్రి తనరాజీనామా అందించాడు. అయితే దీన్ని ఆమోదించినట్లు అధ్యక్షుడు తెలియజెయ్యలేదు.

విశ్వసనీయ ఇండొనీషియన్ వర్గాలవారు డాక్టరు సోకర్నో ప్రభుత్వ బాధ్యత నంతనూ స్వయంగా వహిస్తాడని అనుకుంటున్నారు.

ప్రముఖ వామపక్ష రాజకీయ సంఘాలు ఆరుగురు డచ్చివారితో సమాధానపడడానికి వ్యతిరేకిస్తూ తీర్మానించారు. ప్రబల ఇండొనీషియన్ జాతీయసంఘం కూడా రిపబ్లికు ఇకమీద తనఅధికారాలను వదులకోరాదని తీర్మానించింది. దాంతో సులాన్ షరీఫ్ రాజీనామా ఇచ్చాడు.

"డచ్చి ప్రతిపాదనల ట షరీఫ్ అనుసరించిన రాజీ విధానం ఇండొనీషియా ప్రజలలో ఐక్యత చేకూర్చలేదు" అని ఇండొనీషియా అతివాద రాజకీయ పక్షాలు, మే 27 వ తేదీ డచ్చి ప్రతిపాదనకు షరీఫ్ ఆమోదాన్ని తీవ్రంగా ప్రచ్ఛాయా చేసిన తీర్మానంలో వెల్లడించాయి.

మే 27 వ తేదీ డచ్చి ప్రభుత్వ ప్రతిపాదనలకు ప్రత్యుత్తరాయా ఇండొనీషియా రిపబ్లిక్ సూచించిన ప్రతిపాదనలే సమరసమైన పరిష్కార సాధనకు ఉపయుక్తమైనవని యీ పక్షాలు తమ తీర్మానంలో పునరుద్ఘాటించాయి. ఇండొనీషియా ప్రజలంతా ఐక్యంగా ఉండాలని యీ తీర్మానంలో విజ్ఞప్తి చేయబడింది.

ఇండొనీషియా, డచ్చి వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి యావత్ప్రపంచమూ, ముఖ్యంగా హాలండు శిక్షణ చేసతీయకుండా ప్రయత్నించాలని యీ తీర్మానంద్వారా ఇండొనీషియా అతివాదరాజకీయ పక్షాలు విన్నవించాయి. "డచ్చి ప్రభుత్వంతో బహిరంగయుద్ధం ఎంభవించకుండా సర్వవిధాల నివారించండి" అని డచ్చి లేబరుపార్టీ అధ్యక్షుడు జూస్ వార్నిక్, సోషలిజంపేట ఇండొనీషియా ప్రతివాదపక్షాలకు పంపిన సందేశంలో విజ్ఞప్తి చేశాడు.

డచ్చి-ఇండొనీషియా దేశాలమధ్య యేకుణాన్నైనా యుద్ధం ప్రజ్వల్లవచ్చునన నే అభిప్రాయం బాగా ప్రబలిందని వార్నిక్ తెలియజేశాడు.

(షరీఫ్ జాతీయరిపబ్లిక్ మంత్రివర్గాన్ని ఎక్కువగా బలపరచే అతివాదరాజకీయవర్గాలే ఈ అతివాదవర్గానికి చెందిన పార్టీలు, షరీఫ్ స్వంత స

రేవా సంస్థానంలో రాజ్యాంగ సంస్కరణలు

కమిటినివేదికఎడనలుగురు సభ్యుల అసమ్మతి

రేవా, జూలై 25: సర్ హరిసింగ్ గారి అధ్యక్షతను రేవా మహారాజాగారు నియమించిన రాజ్యాంగ సంస్కరణల సంఘం మహారాజాగారికి తన నివేదిక సమర్పించింది. అయితే సంఘంలోఉన్న మొత్తం ఆరుగురు సభ్యులలోనూ అయిదుగురు నివేదికలో పొందుపరచబడిన అభిప్రాయాలతో తాము ఏకీభవించడం లేదని చెల్లడించారు.

కమిటీచేసిన సిఫార్సు లివి:—48 మంది సభ్యులతోకూడిన ఒకే ఒక శాసనసభ ఉండాలి; ఈ 48 మందిలోనూ 38 మంది ఎన్నుకోబడాలి; మిగతా 10 స్థానాలలోనూ 4 స్థానాలకు ప్రభుత్వోద్యోగులు నియమింపబడతారు; 6 స్థానాలు మహారాజాగారు నామినేట్ చేస్తారు. ఎన్నికల ద్వారా భర్తీ చేయవలసిన 38 స్థానాలలోనూ 11 స్థానాలు ముస్లింలకు, హరిజనులకు కొండజాతి ప్రజలకూ కేటాయించబడతవి. రాజకుటుంబం, విదేశీవ్యవహారాలు గ్రాంటులు మొదలైన కొన్ని నిర్దిష్ట అంశాలు మినహాగా మిగతా శాఖలన్నీ శాసనసభ నిర్వహణకే అప్పగించబడతవి; అయితే శాసనసభ ఆమోదించే బిల్లులన్నింటినీ, మహారాజాగారికి నివేదించి వారి అనుమతి కూడా పొందవలసి ఉంటుంది. శాసనసభ అధ్యక్షుణ్ణి, ప్రధాన మంత్రినీ, మంత్రులలో ఇద్దర్నీ, మహారాజాగారే నామినేట్ చేస్తారు. శాసనసభ ఉపాధ్యక్షుడు ఎన్నుకోబడతాడు. విద్య, పారిశుద్ధ్యము, బంజరుభూములు ఇత్యాది విషయాలకు సంబంధించి స్థానికంగా పరిపాలన సాగించడానికి పల్లెలలోనూ, జిల్లాలోనూ గ్రామ పంచాయితీలు, జిల్లా సభలు స్థాపించాలి. ప్రభుత్వ కార్యవర్గంలో ఎన్నిక అయినవారే సభ్యులుగా ఉండాలనీ, కార్యవర్గం శాసనసభకు బాధ్యమై ఉండాలనీ, మహారాజాగారు కేవలం శాసనబద్ధుడైన నామమాత్ర అధిపతిగానే వ్యవహరించాలనీ, కమిటీ సూచనలకు విరుద్ధంగా నలుగురు సభ్యులు నివేదికలో తమ వ్యక్తిగత అభిప్రాయాన్ని పొందుపరిచారు. నివేదిక యొక్క అసమ్మతి తెలియజేసిన అయిదో సభ్యుడు, అసలురాజ్యాంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టవలసిన అవసరమే తనకు కనిపించడంలేదనీ, ప్రజలు బాధ్యతాయుత ప్రభుత్వానికి ఇంకా అర్హులు కానందున మహారాజా గారు యథాపూర్వంగా తన ప్రత్యేకాధికారాలతో పరిపాలన నిర్వహించాలనీ వ్రాశాడు.

తిరువాంకూరు హిందూ మహాసభ

మదరాసు జూలై 26: "తిరువాంకూరు మహారాజాకు ప్రతికూలంగా కాంగ్రెసు ఏవయినా ఉద్యమం లేవదీసినచో హిందూమహాసభా తిరువాంకూరికి సహాయం చేయును" అని ఎల్. బి. భోపతుకరు గారు నిన్న పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ తెలిపిరి. హిందూ సంస్థానాలన్ని హిందుస్తాను యూనియనులో చేరమని మహాసభ కోరియుండెను. అట్లు చేరకపోయినను హైదరాబాదు స్వాతంత్ర్యానికి ఆటంకం చెప్పనివారు తిరువాంకూరు స్వతంత్రంగా నుంటానంటే అడ్డు చెప్పరాదు. ఇట్టి పక్షపాత వైఖరి హిందూమహాసభకు సహించదు, ఆర్యనాగరికతకు పుట్టిల్లయిన పంజాబు విభజింపబడి ముస్లిములు కొప్పగించబడినది. అది తిరిగి హిందూస్థానులో చేరేవరకు హిందువులు పోరాడాలి. హిందూ మతానికి క్షాత్రతేజం రాజకీయాలకు హిందూతేజం తెప్పించాలి." అని భోపత్కారు నుడివిరి.

తిరువాన్కూర్ స్వాతంత్ర్య ప్రకటనయెడ అసమ్మతి

కొలంబో, జూలై 25: సింహళంలో నివసిస్తున్న తిరువాన్కూరియన్లు నేడిక్కడ సమావేశమై తిరువాన్కూరు దివాన్, కావించిన స్వాతంత్ర్య ప్రకటనయెడ తమ అధిక్షేపణ తెలియజేశారు. సంస్థానాధిపతికీ, దివానుకూ, పండిట్ నెహ్రూకూ, రాజేంద్ర ప్రసాద్ గారలకు ఒక నివేదిక పంపడానికి సమావేశంలో తీర్మానించడమైనది. తిరువాన్కూరియన్లు భారత దేశాన్ని తమ మాతృదేశంగా పరిగణిస్తున్నారనీ, భారత దేశంనుంచి తిరువాన్కూరు వేరుపడిపోవడం ప్రజాసామాన్యానికి ఏమాత్రమూ అభిమతంకాదనీ వారా నివేదికలో తెలియజేశారు. రాజ్యాంగ పరిషత్తుకు దివాను సంస్థాన ప్రతినిధులను పంప నిరాకరించేయెడల పట్టుకు తాను పిల్లెగారిని టి. ఎమ్ వర్గీస్ గారిని దివాను అనుమతితో నిమిత్తం లేకుండానే పరిషత్తులో పాల్గొన నిశ్చయవలెననీ, ప్రస్తుతం వైస్రాయి రాయబారిగా ఉంటున్న కే. పి. ఎస్. మీనన్ గారిని తిరువాన్కూరు సంస్థానంలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా నియమించాలనీ సభ్యులు ఆ నివేదికలో సూచించారు.

సంస్థానాల గతిని నిర్ణయించవలసినవారు ప్రజలుగానిప్రభువులుకారు

తిరువాన్కూర్, హైదరాబాద్ ప్రజల పోరాటంయెడ మైసూరు కాంగ్రెస్ సానుభూతి

బెంగుళూరు, జూలై 26: ప్రజలు తమ హక్కుల నిలుపుకొని తమ సంస్థాన పాలకులు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంటూ చేసిన ఘర్మానాల తిరస్కరించి వేయాలని తిరువాన్కూర్, హైదరాబాద్ సంస్థాన ప్రజల హెచ్చరిస్తూ మైసూరు సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది. సంస్థానాల్లో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్పడానికీ, సంస్థానాలు భారత యూనియన్‌లో చేరేటట్లు చేయడానికి తిరువాన్కూర్, హైదరాబాద్ ప్రజలు సాగింపనున్న పోరాటం పట్ల తమ సానుభూతిని తెలుపుతూకూడా తీర్మానం చేశారు.

స్వాతంత్రం విషయంగాని, మరో విషయంగాని నిర్ణయించవలసింది సంస్థానాధీశ్వరులు గాక, సంస్థాన ప్రజలని ఉద్ఘాటిస్తూ "ముందు ప్రజాబాహుళ్యంగల తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పి ఆ పైన రిఫరెండం జరిపి ఈ విషయాలపై ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని సూచిస్తూ కార్యవర్గం తీర్మానించింది. దేశసౌభాగ్యానికిగాని క్షేమానికిగాని భంగం కలిగించగల సైనిక, ఆర్థిక కేంద్రాలుగా ఉపయోగబడేందుకు సంస్థానాలు వీలుగా ఉండడాన్ని భారత యూనియన్, అనుమతింపజాలదని కూడా ఈ తీర్మానం స్పష్టం చేసింది.

తిరువాన్కూర్ ప్రజాపోరాటం

బొంబాయిలో ప్రముఖుల సంఘ స్థాపనకు ప్రయత్నాలు

బొంబాయి, జూలై 26: తిరువాన్కూర్ సంస్థానప్రజలు త్వరలో ప్రారంభింపనున్న స్వాతంత్ర్య పోరాటాన్ని బలపరిచేందుకుగాను, పలుకుబడి, ప్రాపకం గల ప్రముఖులతో ఒకసంఘాన్ని స్థాపించడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉన్నవి. తిరువాన్కూర్ సంస్థాన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గతవారం స్థానిక పెద్దలతో తిరువాన్కూరు సమస్యను చర్చించారు. ఈచర్యల ఫలితంగా తిరువాన్కూరు ప్రజాపోరాట సహాయక సంఘాన్ని స్థాపించడానికి నిర్ణయమైంది.

బ్రిటన్‌లో భారత సమాచార కొరత

డాక్టర్ బి. సి. రాయ్ సూచనలు

లండన్, జూలై 25: కాంగ్రెస్ కార్యవర్గ మాజీ సభ్యుడు డాక్టర్ బి. సి. రాయ్ గారు ఈ రోజు ఇక్కడ్నించి 'క్వీన్ ఎలిజబెత్' నౌకపై అమెరికా బయల్దేరి వెళ్లారు. వారు బయలుదేరడానికిపూర్వం పశ్చిమబెంగాల్ భవిష్యత్తును గురించి కలకత్తానుంచి రేడియో టెలిఫోన్ వచ్చింది. పశ్చిమబెంగాల్ మంత్రివర్గంలో చేరవలసిందిగా వీరిని కోరినట్లున్నూ, అందుకువారు సమ్మతించనట్లున్నూ తెలుస్తున్నది. నవంబరువరకూ వారు అమెరికాలోనే ఉండిపోవలసివస్తుంది. మంత్రిపదవిని నిరాకరించడానికి అదేకారణం అయినట్లుకూడా తెలుస్తున్నది.

రాయ్‌గారి గౌరవార్థంనిన్నను భారత పత్రికావిలేఖరుల సంఘంవారు ఒకవిందు చేశారు. భారతదేశంనుంచినవార్త లేమీ ఇక్కడ తెలియడంలేదనీఫిర్యాదుచేయడం వార్తఖండించ్చడిందనీ విలేఖరులు రాయ్‌గారికి విన్నవించారు విలేఖరులసంఘంవారు, ఒక "దైనిక సమాచార్" పత్రం ప్రకటించాలనీ వీలైతే అచ్చువేసి సాధ్యంగాకపోతే సిక్లోస్టయిలు తీసియినా పంచిపెట్టాలనీ, ఈ పని వెంటనే జరగాలనీ రాయ్‌గారు విలేఖరులకు సూచించారు. సంఘ కార్యవర్గంవారు బ్రిటన్‌లో భారత వార్తా ప్రచారానికి సంబంధించి ఒక పథకాన్ని తయారుచేసి భారత ప్రభుత్వానికి పంపాలని సలహా ఇచ్చారు. ఈ విషయంలో తనకు వేరైన సహాయం అంతా చేస్తానని వాగ్దానం చేశారు. ముందు ముందు భారత ప్రభుత్వం బ్రహ్మాండమైన కార్యక్రమాలను ప్రారంభింపనున్నదనీ వాటి విషయమై వాస్తవ విషయాలను తెలుపుతూ భారత ప్రభుత్వానికి తోడ్పడవలసిన బాధ్యత పత్రికావిలేఖరులపై ఉందనీ రాయ్‌గారు హెచ్చరించారు. విలేఖరులకు తగిన ప్రతిఫలం ముట్టేటట్లు చేయడానికి తాసా పత్రికల యజమానులతో మాట్లాడతానని రాయ్‌గారు హామీ ఇచ్చారు.

భారత సంస్థానాలతో పరాయి దేశాల సంబంధాలు

యూనియన్‌వైఖరి నిస్పష్టం చేస్తూ దేవ్‌గారి ప్రకటన

పూనా, జూలై 26: భారతసంస్థానాలలో ఏ సంస్థానపు స్వాతంత్ర్యాన్నయినా గుర్తించి ఆ సంస్థానంతో స్వతంత్ర వైదేశిక సంబంధాలను ఏర్పరచుకొన్న రాజ్యచర్యను భారతయూనియన్ శత్రుచర్యగా భావిస్తుందని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ గారు నేడిక్కడ ప్రకటించారు. సంస్థాన విషయంలో భారత యూనియన్ విధానం మన్రో సిద్ధాంతాన్ని అనుసరించి ఉంటుందని కూడా శ్రీశంకర్‌రావుదేవుగారు వెల్లడించారు. భారత సంస్థానాలు స్వతంత్రంగా ఉండేందుకు జరిగే ప్రయత్నాలను విఫలం చేయడానికి ఒత్తిడి తీసుకురావడం అవుతుందని కాంగ్రెస్ కార్యదర్శి హెచ్చరించారు.

'యు. పి. లోని కొన్ని జిల్లాలను తూర్పు పంజాబుతో కలపాలి'

సిమ్లా, జూలై 26: సంయుక్తరాష్ట్రంలోని అలీఘర్, బేరెయిల్లీ, ఫిల్లీభీత్, షాజహాన్‌పూర్, ఫర్రక్సాబాద్ జిల్లాలను తూర్పు పంజాబుతో కలిపి బేరేరాష్ట్రాన్ని నిర్మాణం నిర్మించాలని కేంద్ర శాసనసభ ఉపాధ్యక్షుడు మహమద్ యామీన్ ఖాన్ ప్రకటించారు. ఈ జిల్లాలోని ప్రజలకు పంజాబు ప్రజలకు సన్నిహితులనీ, మిగిలిన సంయుక్తరాష్ట్ర ప్రజలతో వారికెక్కువసంబంధంలేదనీ ఆయనఅన్నాడు.

రాజస్థాన్ సమితి స్థాపన

రాజపుటాన్ సంస్థానాల నిర్ణయం

ఉదయపూర్, జూలై 26: రాజపుటానా సంస్థానాలపాలకులు ఇక్కడ సమావేశమై "రాజస్థాన్ యూనియన్" స్థాపనకు తీర్మానించారు. ఈ సంస్థాన సమితిలో చేరుసంస్థానాలకు సామాన్యంగా ఉండేవివిధప్రయోజనాలను ఈ సమితి నిర్వహిస్తూ ఉంటుంది.

ఇందుకు సంబంధించి తగురీతిని ఒడంబడికపై ఉదయపూర్, బుండీ, కోటా, దుంగార్‌పూర్, విజయనగర్, కరౌలీ, కిషన్‌గఢ్, ప్రతాపగఢ్, రాట్లం, జయసాల్మర్, సైలానా, పాలన్‌పూర్, ఇదార్, బన్, స్వారా ప్రతినిధులు సంతకంచేశారు.

రాజస్థాన్ యూనియన్ భారత సమితిలో అంతర్భాగంగా ఉంటుందని కె. యం. మున్షీగారు సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పారు.

రాజస్థాన్ యూనియన్‌కు అధ్యక్షులుగా ఉదయపూర్ మహారాణా, ఉపాధ్యక్షులుగా బుండీరాజా ఎన్నుకోబడినారు.

పరిషత్తులో చేరుటకు మయూర్‌భంజ్ సమ్మతి

రాజ్యాంగ పరిషత్తు కార్యాలయానికి వచ్చిన వర్తమానంబట్టి మయూర్‌భంజ్ ఇప్పటి రాజ్యాంగ పరిషత్తులో చేరడానికి సమ్మతించినట్లు తెలుస్తున్నది.

సంస్థాన శాసనసభవారు ముగ్గురు పేర్లను నూచిస్తే అందులోనుంచి ఒకర్ని సంస్థానాధీశ్వరుడు పరిషత్తుకు నామినేట్ చేస్తాడు.

గుజరాత్ సంస్థానాల ప్రతినిధి

గుజరాత్ సంస్థాన సంఘంవారు రాజ్‌పిప్లా సంస్థానం దివాన్‌ను రాజ్యాంగ పరిషత్తుకు తమ ప్రతినిధిగా ఎన్నుకున్నారు. వీరు యూనియను రాజ్యాంగ పరిషత్తులోనే పాల్గొంటారు. తిరువాన్కూర్, హైదరాబాద్ భోపాల్‌లాంటి సంస్థానాలు చేరకపోయినా దాదాపు 40 సంస్థానాలు ఈ సారి పరిషత్సమావేశంలో పాల్గొంటారని తెలుస్తున్నది.

విభజనసంఘ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 27: విభజనసంఘం ఈ ఉదయం వైస్రాయి అధ్యక్షతతింద జరిగింది. జిన్నాకూడా సమావేశానికి హాజరైనాడు.

క్రొత్త గవర్నరు అధికార స్వీకరణము

పిఠాపురం, జూలై 26: 2 నెలల సెలవు పై వెళ్లుచున్న సర్ ఓలాఫ్ కారో స్థానే తాత్కాలిక గవర్నరుగా నియమింపబడిన బ్రిగేడియర్ జనరల్ సర్ రాబర్ట్ లాకార్డులె నేడు రాజభక్తి ప్రమాణముచేసికొని అధికారము స్వీకరించిరి.

పంజాబులో అశాంతి నివారణకు రాష్ట్రనాయకుల సమిష్టికృషి

వివిధవర్గ ప్రముఖులతో భద్రతాసంఘ స్థాపన

లాహోర్, జూలై 26: పంజాబురాష్ట్రంలో కల్లోలాలను అణచివేయడానికి వివిధవర్గాల నాయకులతో ఒక భద్రతాసంఘాన్ని ఏర్పరిచారు. దానిలో లాలా భీమసేన్ సాచార్, మాండోత్ నవాబ్, సర్దార్ స్వర్ణసింగుగారలు సభ్యులు; గవర్నరు అధ్యక్షుడు. పార్టీనాయకులుకూ, ప్రభుత్వానికి ఇవ మధ్యవర్తులై పనిచేస్తుంది.

నాయకుల ప్రకటనలు

తమ ఉద్దేశాలను ఆచరణలో పెట్టేందుకు ఈనాయకులొక సమావేశం ఏర్పరిచారు. సమావేశంలో మాట్లాడుతూ మాండోత్ నవాబు ముస్లిమేతరులందరికీ వారి రక్షణ విషయమై పూర్తి వహిస్తానని వాగ్దానంచేశాడు. "మన రాజకీయ వివాదం అంతరించింది గనుక మనం ప్రస్తుత సౌహార్దాన్ని పెంపుచేసుకోవాలి. ఎవరు తప్పు చేశారు అని చర్చిస్తే ప్రయోజనం లేదు. కొందరు ఉద్యోగులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని తెలుస్తున్నది. ఈవిధంగా చేస్తే వారు చాల కఠినమైన శిక్షలను పొందుతారు. కల్లోలిత ప్రాంతాల్లో కొందరు ఉద్యోగులను ఈ కారణం చేత ఒకవారంరోజుల్లో మార్చవలసిందని గవర్నరుకు సలహా ఇచ్చాము. అందుకు గవర్నరు అంగీకరించాడు."

భీమసేన్ సాచార్ మాట్లాడుతూ, "ప్రతి పేటలోనూ సంయుక్త శాంతి సంఘాలు ఏర్పడి విద్వేషాలను, హింసా కాండనూ రూపుమాపాలి. ఈ విధమైన కల్లోలాలకు రాజకీయ పక్షాల్లోగాని, సహద్దుల్లోగాని మార్చు రాబోదు." అని అన్నాడు.

సర్దార్ స్వర్ణసింగ్ మాట్లాడుతూ "ప్రస్తుత రాజకీయ విభేదాలవల్ల ప్రజల్లో ప్రబలిన విద్వేషభావాలు నశిస్తేనేగాని, దేశం అభివృద్ధిగాంచలేదు" అన్నాడు.

"కల్లోలాల్లో ముందుకు దారితీస్తున్న వారిని వారి నాయకులు తీవ్రంగా నిరసించాలి. ఎప్పుడైతే వారి స్వవర్గం వారే తమ చర్యలకు ఆమోదించటం లేదని తెలుసుకుంటారో అప్పుడే ఈ గూండాలు తమచర్యల్ను మానుకుంటారు" పంజాబీగవర్నరు పక్షపాతంతో పౌకత్ హయత్ ఖాన్ మాట్లాడుతూ, "ఇప్పుడు మాటల కన్నా పనులే ముఖ్యం. ఈ దారుణాల్ని వెంటనే అరికట్టడానికి మనం తీవ్రమైన చర్యలు తీసుకోవాలి."

ప్రజాపరిషత్తు సభ్యుడు సర్దార్ ఉజ్వల్ సింగ్ ఈవిధంగాఅన్నాడు: "ప్రతీకారం అనే అభిప్రాయాన్ని తొలగించుకుంటేనే తప్ప, శాంతి లభ్యంకాదు. అందుకై ఏదోఒకమార్గం కొంత ఉదారతనుచూపించవలసివుంది."

ఇంకాచాలమంది నాయకులు మాట్లాడారు. ఈ పరిస్థితులను చక్కబరిచేందుకు పాటుపడమని కాన్సిలర్లను సభలోకోరారు. శాంతిని స్థాపించేందుకై లాహోరులోని అన్ని భ్రాంతులలోనూ ప్రచారం చేయడానికి తీర్మానించబడ్డది.

సింధు నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు. ఈ సందర్భములో సింధు రెవెన్యూ శాఖామంత్రియున్నూ పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యుడున్నూ అయిన మీర్ జాబా ఖాన్, సత్తార్ ఈ విధముగా చెప్పినాడు.

"బ్రిటీషు ప్రభుత్వము ఆగస్టు 15 వ తేదీన అధికార దత్తముచేసిన తరువాత పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తు సర్వాధికార సంస్థ అవుతుంది. రాజ్యాంగ పరిషత్తుకు స్వంత కార్య నిర్వాహక వర్గముతో సహా ఒక ప్రభుత్వముగా ఏర్పడుతుంది. తత్కాలానికి పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తే పాకిస్తాన్ రాజ్యానికి శాసనసభగా వ్యవహరిస్తుంది.

ఈరోజున పాకిస్తాన్ రాజ్యారంభము అయింది. ఈ నూతన రాజ్యస్థాపనకు కొద్ది మాసాలు అందరూ కష్టపడి పనిచేయవలసి ఉంటుంది. వినుకులేకుండా అందరూకష్టపడి పనిచేసి ప్రతివారు మెచ్చుకొనే టట్టుగా ఉండేరాజ్యము ఏర్పడుతుందని నేను నమ్ముకున్నాను."

కరాచీలో పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తు సమావేశము కావడానికి పనులు అతి చురుకుగా జరుగుతూ ఉన్నవి. సభ్యుల నివాసపు ఏర్పాటు చేయడానికోసము నిన్నటినుము ఢిల్లీనుంచి కరాచీకి యర్. ఏ ఘూకీ వచ్చినాడు. వెంటనే జిన్నా కరాచీ రాకపోవచ్చును. అందువల్ల ఘూకీ సింధుప్రభుత్వమువారి ప్లానులను ఢిల్లీలో జిన్నాకు వివరించినాడు. రెండు ప్రభుత్వాలకున్నూ అనగా సింధురాష్ట్ర ప్రభుత్వానికిన్నీ పాకిస్తాన్ రాజ్యానికిన్నీ కరాచీ నగరమే రాజధాని నగరముగా ఉంచడానికి ముస్లిములీగు అధికారవర్గమువారు ఇష్టపడవలసులేదు అని తెలుస్తూఉంది అందువల్ల సింధు ప్రభుత్వము వారి సెక్రటేరియట్‌ను హైదరాబాదు కరాచికి బదలాయించే విషయమున్నూ ఆలోచనలు జరుగుతూ ఉన్నవి. ప్రభుత్వ సెక్రటేరియట్ ఉండడానికి వసతి అయిన సౌధాలు హైదరాబాద్‌లో లేవని హైదరాబాద్ జిల్లా కలెక్టరు ఇదివరకే తెలియచేసినాడు.

ఈశాన్య చైనా

(1 వ పేజీ తరువాయి)

రోజు రోజుకూ క్షీణిస్తోంది. మంచూరియా ప్రాంతంలో కమ్యూనిస్టులు ఒత్తిడి ఎక్కువవుతోంది.

చైనా ఉపాధ్యక్షుడు డాక్టర్ సన్ ఫో ఈ సందర్భంలో ఇల్లా అన్నాడు.

"విదేశాలనుంచి వెంటనే సహాయం రానిపక్షంలో ఈశాన్య చైనా, తృతీయ ప్రపంచసంగ్రామానికి మూలహేతువవుతుంది. ఈ రాష్ట్రంలో దాదాపు 75 వంతుల భాగం కమ్యూనిస్టుల ఆధీనం అయింది. వారికి రష్యా అన్నివిధాలా సహాయం చేస్తోంది. సింకియాంగ్‌లో మంగోలియన్ దండయాత్రకుకూడా సోవియట్‌రష్యాయే కారణం. చైనాదళాలు డైలేన్ పోర్టు ఆర్థర్ రేవుల్లో ప్రవేశించడానికి ఆటంకం కలిగిస్తున్నది కూడా రష్యాయే! ఒకవేళమిటి, కమ్యూనిస్టులు మంచూరియాలోకి రావడానికీ, కమ్యూనిస్టుల పక్షాన పోరాడేందుకు కొరియన్‌లకు సహాయం చెయ్యడానికీ అన్నింటికీ రష్యాయేకారణం. అంచేత ఇప్పుడు శాంతియుతంగా కమ్యూనిస్టులతో సమాధానపడే అవకాశాలు జారిపోయాయి."

ఇండియా బిల్లు

(1 వ పేజీ తరువాయి)

చిన యే విషయంపై వైశాఖ శాసనసభతో సమాలోచించవలసిన అవసరం యేర్పడితే, పార్లమెంటు సమావేశాన్ని ప్రభుత్వం తిరిగి యేర్పాటు చేస్తుంది. అందుకుగాను అంటే వేసవి విశ్రాంతి సమయంలో పార్లమెంటు సమావేశాన్ని యేర్పాటుచేయడానికి ఆగస్టు 9 వ తేదీలోగానే తగిన యేర్పాటులు చేయబడతాయి.

దేశవిభాగ కార్యక్రమ సంరంభము

న్యూఢిల్లీ, జూలై 26: మంత్రివర్గవారి దేశవిభజన సంఘమువారు ఈరోజున సమావేశము అయినారు. రాజప్రతినిధి అధ్యక్షత వహించినాడు. దేశవిభాగ విషయములోవివిధసంఘాలవారున్నూ ఇంతవరకూ చేసిన పనిని సింహావలోకనము చేసినారు.

కేంద్రప్రభుత్వ వివిధశాఖలలో పని చేస్తూఉన్న అధికారులు అందరున్నూ యూరపియన్‌లతో సహా ఇకముందు పాకిస్తాన్‌లో పని చేసేదిన్నీ భారతదేశములో పని చేసేదిన్నీ నిర్ణయించుకొని తెలియచేయవలసిందిగా అధికారప్రకటనను చేసినారు. ఏ ఏ అధికారులు ఎక్కడ ఎక్కడపని చేసేదిన్నీ జూలై 1 వ తేదీలోపల అయాశాఖలవారు తెలుసుకోవలెను. సెలవులోఉన్న అధికారులున్నూ దూరప్రయాణములో ఉన్న అధికారులున్నూ వారి వారికి సమీపములోఉన్న కేంద్రప్రభుత్వములకు సంబంధించిన కార్యాలయాలకు వారివారి అభిప్రాయాలను తెలియచేయవలెను.

ఆర్థిక పారిశ్రామిక వ్యాపార విషయాలు

మదరాసు ధరలు

మదరాసు, జూలై, 27:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) మెషిన్ (సేల్స్ టాక్సుతోసహా) పప్పుబజారు 136-0-0, "ఆర్డినరీ"లు 140-0-0.

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌనుగలది. 1-కి కెక్కురకం ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా) మదరాసు, వెల 304, 308.

